వెల్లివిరిసిన మతసామరస్యం..



ఖమ్మంఅర్బన్: శ్రీఅభయ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఘనంగా బక్రీద్, తొలి ఏకాదశి వేడుకలు

ఒకే రోజు బక్రీద్, తొలి ఏకాదశి పండుగలు కావడంతో గురువారం హిందూ ముస్లింల మత సామరస్యం వెల్లివిరిసింది. తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాలను సందర్శించి పూజలు చేయగా.. బక్రీద్‌ను పురస్కరించుకొని ఈద్గాల్లో ముస్లింలు ప్రార్థనలు చేశారు. అటు ఆలయాలు, ఇటు మసీదుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యేక ప్రార్థనలు చేసి భక్తిని చాటుకున్నారు. తర్వాత ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో ఆలయాలు, మసీదులు భక్తులతో కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం: ఈద్గాలో ముస్లింలనుద్దేశించి మాట్లాడుతున్న ఇమామ్



నరసింహస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: శ్రీలక్ష్మీరంగానాథస్వామి దేవస్థానంలో భక్తులకు హారతి ఇస్తున్న అర్చకులు



ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు చెబుతున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి: రాజేశ్వరపురంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనకు హాజరైన ముస్లింలు



ఖమ్మంగాంధీచౌక్: కమాన్‌బజార్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో..భక్తులు



తిరుమలాయపాలెం: పాతర్లపాడులో భక్తుల పూజలు



దేవుడిని దర్శించుకుంటున్న యువతులు



ఖమ్మం: నమాజ్ చేస్తున్న ముస్లింలు



అలాయ్ బలాయ్ చేసుకుంటున్న చిన్నారులు



భక్తులతో సందడిగా ఉన్న ఖమ్మంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం



ఖమ్మం: కమాన్ బజార్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



లక్ష్మీదేవిని దర్శించుకుంటున్న భక్తులు



కూసుమంచి: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



తిరుమలాయపాలెం: జింకలగూడెంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఉన్న 33 కేవీ సబ్‌స్టేషన్ సహకార నగర్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్లకొమ్మలను తొలగిస్తున్నందున శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–3 ఏఈ బి.తావుర్యా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో సహకారనగర్, గట్టయ్య సెంటర్, వీడీవోస్ కాలనీ, ద్వారకానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సైనిక్ బోర్డు మెంబర్‌కు సన్మానం



సిద్దులును సన్మానిస్తున్న పెరిక సంఘం నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: సైనిక్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ తిప్పని సిద్దులును జిల్లా పెరిక సంక్షేమ సంఘం ఆధ్వర్యాన గురువారం రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సిద్దులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గజవెల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్, నగర అధ్యక్షుడు గజ్జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

58 కుటుంబాలకు ఆర్థిక సాయం



అనాసాగారంలో ఆర్థికసాయం అందిస్తున్న విజయమ్మ

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన 58 కుటుంబాలకు పాలేరు శాసనసభ్యుడు కందాల ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాల విజయమ్మ గురువారం ఆర్థిక సాయమందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈమేరకు ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షర్మిల నిర్ణయానికి కట్టుబడి ఉంటాం..



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

ఖమ్మం రూరల్: వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల నిర్ణయం మేరకే తామంతా కట్టుబడి ఉంటామని ఆ పార్టీ రూరల్ మండల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గురువారం ఓ ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షుడు యడవల్లి వెంకయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంతో వారు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌టీపీ నాయకుడు నంద్యాల రవీందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. షర్మిల ఆదేశాలను తప్పక పాటిస్తూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైరా కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్‌నాయక్, తోట చిన్నవెంకటరెడ్డి, బత్తిని యాలాద్రి గౌడ్, ఆంజనేయులు, తమ్మిశెట్టి కృష్ణ, ఎల్లయ్య, యాదగిరి, వెంకన్న, సత్యం, సురేష్, ఉమా, వెంకీ, శ్రీను, కృష్ణ, సిలివేరు వెంకన్న, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఆదిపురుష్
వినోద	స్పై
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	మనుచరిత్ర
శ్రీనివాస	ఇండియానా జోనెస్ అండ్ ది డయల్ ఆఫ్ డిస్టిని
సుందర్	అప్నో సే బేవఫై

– ఖమ్మంగాంధీచౌక్

వైభవంగా సాయినాథుని గ్రామోత్సవం



త్రీటౌన్‌లో జరిగిన ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా నగరంలోని రంగనాయకుల గుట్టపై ఉన్న శ్రీ కృష్ణసాయి ఆశ్రమం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సాయినాథునికి గురువారం గ్రామోత్సవం(ఊరేగింపు) నిర్వహించారు. గుట్టపై ఉన్న ఆశ్రమం నుంచి సాయినాథుడిని మేళతాళాలు, కోలాట బృందాలు, సాయి దీక్షాపరులు, భక్తులు పెద్ద సంఖ్యలో గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ కాంతుల నడుమ గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పురవీధుల్లో భక్తులు సాయినాథుడిని దర్శించుకున్నారు. ఆశ్రమ కమిటీ చైర్మన్ లగడపాటి రామారావు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దశెట్టి నాగమణి, నరహరి రమేష్‌కుమార్, పల్లుఖండం వెంకటరావు, కన్నం రమణ, సిద్దంశెట్టి శ్రీకాంత్, కేతేపల్లి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

పూల బుట్టలతో ఊరేగింపు..

నగరంలోని గాంధీచౌక్ వరప్రదాత షిర్డీ సాయి మందిరంలోని సాయినాథునికి పుష్పాభిషేకం చేసేందుకు గురువారం భక్తులు పెద్ద సంఖ్యలో పూల బుట్టలతో నగరంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం మందిరంలో ఉన్న సాయినాథునికి పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు తదితరుల ఆధ్వర్యంలో సాయి దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.



సాయినాథునికి పుష్పాభిషేకం చేసేందుకు పూలబుట్టలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

6న పంచాయతీ కార్మికుల సమ్మె



కార్మికుడికి ఐడీ కార్డు అందజేస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూలై 6న నిర్వహించే సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య పిలుపునిచ్చారు. గురువారం రఘునాథపాలెంలో జరిగిన మండల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని నియమించారు. రఘునాథపాలెం మండల అధ్యక్షుడిగా మంగీలాల్, ఉపాధ్యక్షుడిగా కాలిపోగు లింగయ్య నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సంతకంతో చేయించిన గుర్తింపు కార్డులను కార్మికులకు పంపిణీ చేశారు. నేటి (శుక్రవారం) జిల్లా జేఏసీ నాయకుల ఆధ్వర్యాన సమ్మె నోటీస్‌ను కలెక్టర్, డీపీఓలకు ఇవ్వనున్నట్లు మల్లయ్య తెలిపారు.

'తెలంగాణ జనగర్జన'ను విజయవంతం చేద్దాం

ఖమ్మం సహకారనగర్: ఖమ్మంలో 2వ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కోరారు. ఖమ్మం కార్పొరేషన్, రఘునాథపాలెం మండల నాయకులు, ప్రజాప్రతినిధులతో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు దశకు చేరగా సభావేదికపై ఆయనను రాహుల్‌గాంధీ సన్మానిస్తారని తెలిపారు. ఈమేరకు సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మలీదు వెంకటేశ్వర్లుతో పాటు నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, లకావత్ సైదులు, రెంటల ప్రసాద్, సుధాకర్, బాతుల సుధాకర్, పల్లెబోయిన భారతిచంద్రం, భూక్యా బాలాజీ, పసుపులేటి దేవేందర్, చోటే బాబా పాల్గొన్నారు. అలాగే, ఖమ్మం 25వ డివిజన్ అద్దంకి వారి వీధిలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డేబోయిన నర్సింహారావు మాట్లాడుతూ.. సభకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూర్ణచందర్‌రావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి రూ.10వేలు వితరణ



విరాళం అందిస్తున్న సురేష్‌నాయక్ దంపతులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ పునఃనిర్మాణానికి గుగులోతు సురేష్ నాయక్, దివ్య దంపతులు గురువారం రూ.10,116లను ఆలయ కమిటీ వారికి అందజేశారు.

సామాజిక ఉద్యమ నాయకుడు సాయిచంద్

ఖమ్మం మామిళ్లగూడెం/ నేలకొండపల్లి/ఖమ్మం గాంధీచౌక్: సామాజిక ఉద్యమ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అకాల మరణం బహుజనులకు తీరనిలోటని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజాసంఘాల చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావు, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర నాయకుడు పెద్దపాక విజయ్‌కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ గుండెనొప్పితో మృతిచెందగా.. ఖమ్మంలోని ఆ సంఘ కార్యాలయంలోనూ, అలాగే నేలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, కళాకారులకు తీరనిలోటు కొనియాడారు.అలాగే సాయించంద్ సాయిచంద్ అకాల మరణం పట్ల ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ గురువారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గుంతేటి వీరభద్రం, కోకన్వీనర్ సోమరాజ్ సుదర్శన్, ప్రజా నాట్యమండలి సీనియర్ నాయకులు ఏఎస్‌కుమార్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నామా లక్ష్మీనారాయణ, వేముల సదానంద్‌లతో పాటు కవి గోవిందు, కమేడియన్ మొగిలి, జి.శ్రీను, దాసరి శ్రీనివాస్, ప్రభాకర్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, గాదరిబాబు, నాగేశ్వరావు, వీరబాబు, నరసింహరావు, ప్రణయ్, కళాకారులు చిలకబత్తిని వీరబాబు, పలువురు నాయకులు, ప్రతినిధులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.



ఖమ్మం మామిళ్లగూడెం: సాయిచంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కే.వీ.కృష్ణారావు

అమ్మో.. కుక్కలు



ఎన్నెస్పీ క్యాంప్ ప్రాంతంలోని హాస్టల్ వద్ద పందుల సంచారం

ఎన్నెస్పీ క్యాంప్‌లో కుక్కలు, పందుల బెడద

- మూడు పాఠశాలలు, ఆరు వసతి గృహాలు ఇక్కడే
- ఇదే ప్రాంతంలో కళాశాల బాలికల హాస్టల్
- బెంబేలెత్తుతున్న విద్యార్థులు
- ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఎన్నెస్పీ క్యాంప్ ప్రాంతంలో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా తిరుగుతూ అటువైపుగా వచ్చే వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా ఎన్నెస్పీ క్యాంప్‌లో పాఠశాలలు, వసతి గృహాలు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో ఎప్పుడు ఏ కుక్క దాడిచేస్తుందోనని హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఓ విద్యార్థిని కుక్క కరవడంతో గాయాలపాలయ్యాడు.

గుంపులుగా కుక్కలు..

ఎన్నెస్పీ క్యాంప్ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలతో పాటు ఓ ప్రైవేట్ పాఠశాల, ఎస్సీ బాలికల వసతి గృహాలు మూడు, ఎస్సీ బాలుర వసతి గృహాలు మూడు, ఎస్టీ బాలికల కళాశాల వసతి గృహం ఉన్నాయి. వీటితోపాటు సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల ఇదే ప్రాంతంలో ఉంది. ఆయా పాఠశాలలకు స్థానికంగా ఉన్న వసతి గృహాల నుంచి విద్యార్థులతో పాటు స్థానికంగా నివాసం ఉండే విద్యార్థులు వస్తుంటారు. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లోని గృహాల వారు కూడా వివిధ పనుల నిమిత్తం ఆ ప్రాంతంలో సంచరిస్తుంటారు. ఈ క్రమంలో అక్కడ కుక్కలతో వీరంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు 20 నుంచి 30 కుక్కలకు పైగా అక్కడ ఉండి అటువైపుగా వెళ్లే వారిని చూసి అరుస్తూ.. వారి మీదకు ఎగపడుతున్నాయి. రాత్రి సమయాల్లో వాహనాల మీద వెళ్లే వారిని కూడా వెంబడిస్తున్నాయి. దీంతో వాహనదారులు కంగారు పడి మరింత వేగంగా వెళ్లడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైన వేళ కుక్కలు కరిస్తే ప్రమాదమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఏరియాలోని ఓ కుక్క..

పందుల స్వైరవిహారం..

కుక్కల పరిస్థితి ఇలా ఉంటే.. పందులతో మరో రకమైన ఇబ్బందిని ఈ ప్రాంతం వారు ఎదుర్కొంటున్నారు. వసతి గృహాల చుట్టుపక్కల మురుగు కాల్వ ఉండడంతో ప్రతిరోజు అందులో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అలాగే చుట్టుపక్కల ఉన్న మురుగు ప్రాంతాల్లో ఇవి గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. అసలే వ్యవసాయ సీజన్ కావడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుక్కలను నియంత్రించాలి..



ఎన్నెస్పీ క్యాంప్ ప్రాంతంలో వసతి గృహాలు, పాఠశాలలు, గురుకుల కాలేజీ ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. విద్యార్థులు పాఠశాల నుంచి వసతి గృహాలకు, ఇళ్లకు వెళ్లే సమయాన వెంబడిస్తున్నాయి. ఈ ప్రాంతంలో కుక్కలను నియంత్రించాలి. వసతిగృహాల చుట్టూ సంచరిస్తున్న పందులను ఇక్కడి నుంచి తరలించాలి.

– టి.ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు